# తిరుప్పావై - సప్తపదులు



అనువాదకులు
శ్రీనివాసగురుడు
వేటూరి ప్రభాకరశాస్త్రి



తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

# తిరుప్పావై - సప్తపదులు

అనువాదకులు
శ్రీనివాసగురుడు
వేటూరి ప్రభాకరశాస్త్రి

ప్రచురణ
కార్యనిర్వహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.
2009

# TIRUPPAVAI - SAPTHAPADULU

*Translated by*
**Srinivasa Gurudu**
**Veturi Prabhakara Sastri**

© All Rights Reserved

T.T.D.Religious Publications Series No. *798*

First Edition 1965

Reprint : 2009

Copies : 2000

*Published by*
**K.V.Ramanachary,** I.A.S.,
Executive Officer
Tirumala Tirupati Devasthanams
Tirupati

*Printed at*
Tirumala Tirupati Devasthanams Press
Tirupati.

# ప్రకాశిక

దక్షిణదేశంలో శ్రీవిల్లిపుత్తూరు అనే శ్రీవైష్ణవ దివ్య దేశంలో కల్పసూత్ర వ్యాఖ్యాత, అనుష్ఠానపరుడు, నానాశాస్త్రకోవిదుడు, వటపత్రశాయి కోవెలలో పుష్పమాలా కైంకర్యపరుడూ అయిన శ్రీవిష్ణుచిత్తులవారికి అయోనిజయైన కుమార్తెగా తులసీవనంలో గోదాదేవి లభించింది. తులసి మొక్క వేరుతో సహా పరిమళించినట్లు ఈమె భగవద్భక్తితో వాసిస్తూ తండ్రివద్ద సకలవిజ్ఞానాన్ని సముపార్జించింది.

తనకు పెళ్లి అంటూ జరిగితే అది శ్రీరంగనాథుడితోనే అని నిశ్చయించుకొని స్వామి వాల్లభ్యంకోసం మునుపు గోపికలు ఆచరించిన కాత్యాయనీ వ్రతం లాంటి వ్రతం – "తిరుప్పావై" వ్రతం నెలరోజుల పాటు మార్గశిరమాసంలో అనుష్ఠించింది. మహాకవయిత్రి అయిన ఆండాళ్ తల్లి ద్రావిడ భాషలో ముప్పై పాటలు వ్రాసి పాడి వ్రతాచరణతో స్వామిని అలరించింది. పన్నెండు మంది ఆళ్వారులలో ఒకరైన ఆ మహాదేవి రచించిన దివ్యప్రబంధమే తిరుప్పావు. అందులో అనేక వేద వేదాంతార్థాలు ఇమిడి వున్నాయి. ఆ ముప్పయి పాశురాలలో మొదటి పదిపాశురాలను శ్రీనివాస గురుడనే

వారు పాడుకోడానికి అనువుగా తెనిగించగా తక్కిన 20 పాశురాలను జగద్విఖ్యాత కవిపండిత విమర్శకాగ్రేసరులు, అన్నమాచార్య వాఙ్మయోద్ధారకులు పూజ్యులు శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు తెనిగించారు. 1965లో అచ్చయిన "తిరుప్పావై సప్తపదులు" అనే ఈ చిరుపొత్తాన్ని ఇపుడు పునర్ముద్రించడానికి ఎంతో కుతూహలంగా ఉంది. పాఠకులు ఈ గొప్ప రచనను ఆదరిస్తారని ఆశిస్తున్నాను.

**కార్యనిర్వహణాధికారి,**

తి.తి.దేవస్థానములు,తిరుపతి.

# పీఠిక

* * *

ద్రవిడవైష్ణవులు వేదకల్పముగా నధ్యయనము చేయు నాలాయిర (చతుస్సహస్రి) మను ద్రావిడభాషా ప్రబంధమునందు ప్రథమ సహస్రిలోనీ "తిరుప్పావై" యను ముప్పది పాశురముల గ్రంథ మున్నది. అది ద్రవిడదేశమందే కాక యాంధ్రదేశమందును గూడ వైష్ణవులకు వాచోవిధే యమై యుండును. అనుదినమును గీతోపనిషత్కల్పముగా దీనిని వా రనుసంధానము చేయుచుందురు. అందును ధను (మార్గశి)ర్మాసమున నతిప్రధానముగాఁ జేయుదురు. విష్ణ్వాలయములందునుగూడ ధనుర్మాసమున దినమున కొక పాశురము (సీసపద్యమువంటి పద్యము) చొప్పున ముప్పది దినములు ముప్పది పాశురములను దెలతెలవాఱకముందే యనుసంధించి స్వామి యారాధనము కావింతురు. చక్కెర పొంగళ్లు, దధ్యోదనములు నారగింపులు పెట్టుదురు. పెరి యాళ్వారని పేరొందిన విష్ణుచిత్తుల పుత్రియగు నాండాళ్ (గోదా) దేవి ఈ కృతికిఁగర్త్రి. ఈమె చరిత్రము ప్రఖ్యా

తాంధ్ర ప్రబంధమగు నాముక్తమాల్యదలోఁ గొంత చూడఁ దగును. ఆమె శ్రీరంగనాథస్వామినే వివాహమాడినదట! భగవద్గుణానుభవానందపరవశయై యామె తన భర్త శ్రీరంగనాథస్వామియే యని వినోదించుచు లౌకికరీతిచే నవివాహిత గానే యాయుష్కాలము గడపి యుండవచ్చును.

## గ్రంథార్థము

ఈ గ్రంథమునకు ద్రవిడభాషలోఁ బెక్కు వ్యాఖ్యానము లున్నవి. "పెరియవాచ్చాం బిళ్లె" యను వ్యాఖ్యాత యిట్లు చెప్పినాఁడు. సర్వేశ్వరుఁడు లోకమునుద్ధరించుటకై గోకులమున శ్రీకృష్ణుఁడై యవతరించి పంచలక్షకుటుంబముల నున్న గోపస్త్రీలను సౌందర్యగుణకర్మములచేత వశపఱచుకొని ప్రాప్తయౌవనుఁడై యానందమునఁ దేలుచుండెను. అట్లు యౌవనవిలాసముల నందుచున్న యువతులను శ్రీకృష్ణునిఁ జూచి గోపవృద్ధులందఱును గూడి "ధూర్తుఁడగు శ్రీకృష్ణుని కడకుపోఁగూడ" దని ప్రతిషేధించి స్త్రీలనిండ్ల నడంచి పెట్టిరి. వారి కృత్యమువల్ల వర్షము లేదయ్యెను. అపుడు 'గోధనులగు గోపకు

లీయెద్దడికిఁ దాళఁజాలక వర్షార్థమై వ్రతమాచరింపను మనల నియోగింతురు. శ్రీకృష్ణుఁడు ఘటకుండు కాఁగలఁ డని గోపకాంతలు సంతసించిరి. అపాయము తప్పుటకై గోపవృద్ధులల్లే శ్రీకృష్ణుని ఘటకునిఁగాఁ గోరిరి. గోప వృద్ధులు వెడలిపోయిన తర్వాత శ్రీకృష్ణుఁడు గోపికలచే నారాధితుఁడై "యిండ్లకుఁబోయి ఈరాత్రి నిద్రించి వేగు జామున వచ్చి నన్ను నిద్రలేపవలసిన" దని వారినని పెను. శ్రీకృష్ణుఁడు నావిరహము నోర్వఁజాలక నీలాదేవి సౌధమున కరిగెను. ఆ స్త్రీలునుపరస్పరసం శ్లేషముతో నిండ్లకేఁగియట నిదురపట్టకపోఁగా శ్రీకృష్ణుని స్మరించుచు మిగిలిన గోపికలఁ గూడ నిదురలేపుకొనివచ్చిరి. శ్రీకృష్ణుని దర్శించిరి......" ఇత్యాదిగా.

శ్రీభాగవతము దశమస్కంధమున హేమంతర్తువులో గోపికలు కాత్యాయనీ వ్రతమును చేయఁబూనినట్టును, తొలినాఁడు వారు నదీస్నానమునకుఁబోయి వలువలు దరి నుంచి నీరాడుచుండఁగా శ్రీకృష్ణుఁడు వానిని హరించి నట్టును గోపికా వస్త్రాపహరణ కథాఘట్టమునఁ జెప్పఁబడిన

నో. మాకాత్యాయనీవ్రతము కావచ్చును. తిరుప్పావై పాశురములలో మకుటముగాఁ గానవచ్చు "ఏలోరెంబావాయ్" అను పదము బొమ్మగూపుననున్న స్త్రీదేవ తను జెప్పుచున్న దట! వైష్ణవులకు శ్రీకృష్ణైక శరణ్యత బలసిన తర్వాత కాత్యాయనీవ్రత ప్రస్తావము జాఱవిడువఁబడియుండ వచ్చును. కావుననే 'పెరియవాచ్చాంబిళ్లై' ప్రభృతులు దానిజేర్కొనరయిరి. వైష్ణవులకు వేదకల్పమగు నాలాయిరమున 'తిరుప్పావై' యున్నట్టు ద్రవిడదేశమున శైవులకును వేదకల్పమగు తిరువాచకమున (మాణిక్యవాచకర్ రచించినది) తిరువెంబావై యని యొక లఘుగ్రంథమున్నది. వారును బరమశివునిఁ బడయుటకై ధనుర్మాసమున వేకువ జాముననే నిద్రలేచి దాని ననుసంధానము చేయుదురట! "మార్గళి నీరాడేలో రెంబావాయ్" అని యందున్నది. ఇది తిరుప్పావైలో గూడ నున్నది. రెండు గ్రంథములందును విషయసామ్య మున్నది కావున నీవ్రతము శైవ వైష్ణవ విభేదములు సాగక పూర్వమున నుండియు నాచారముగా ధనుర్మాసమున ననుష్ఠింపఁబడు వ్రతముగాఁ దలఁపఁ దగిన దగుచున్నది. దక్షిణభారత దేశమందెల్ల నీవ్రతము కొన్ని

మార్పులతో నిప్పటికిని గలదని నేననుకొనుచున్నాను. ధనుర్మాసమునఁ దెలుఁగు దేశమున బాలికలు, తెల్లవాఱు జామున నే నిద్రలేచి గొబ్బెమ్మలను పేర గోమయముతో బొమ్మలు (ముద్దలు)గాఁ జేసి ముంగిళ్ళ ముగ్గులతోఁ బెట్టి పూలతో నలంకరించి పూజింతురు.


సుబ్బి గొబ్బెమ్మా సుఖము లియ్యావే
తామరపూవంటి తమ్ముణ్ణియ్యావే
చేమంతి పూవంటి చెల్లెల్నియ్యావే,
ఇత్యాదిగాఁ బాట పాడుచుఁ బ్రార్థింతురు.


ఇట్టి ప్రార్థనము తిరుప్పావై లోనుఁ గొంతగలదు. దక్షిణ భారత మందంతటను సామాన్య మయిన యొక వ్రతము ననుసరించి ద్రావిడవైష్ణవులు విష్ణుసంప్రార్థనార్థకమగు "తిరుప్పావైని" ద్రావిడశైవులు శివసంప్రార్థనార్థకమగు "తిరువెంబావైని" గల్పించుకొని యుందురు. 'గొబ్బెమ్మ' పదము, గొబ్బెమ్మ పదభవము.. అరవమున 'గొబ్బియళో' 'గోపిగళ్' పదభవము.

# తెలుఁగుచేఁత

మద్రాసు ఓరియంటల్ లైబ్రరిలోనున్న సప్తపదులు పదింటిని గొని నేను కడమ యిర్వదింటిని మూలముఁ జూచి పూర్తిచేసితిని. తొలి పదిపాటలకు గర్త శ్రీనివాసగురుఁడు. కడమ యిర్వది నేను రచించినవి. శ్రీ కె. వెంకటస్వామి నాయుఁడుగారు (దేవస్థానం కమిటీ ప్రెసిడెంటు) పూర్వ మెప్పుడో నేను ప్రకటించిన యీసప్తపదు లొక్కప్రతియే యుండఁగా జూచి యిట్లు వారై పునర్ముద్రణము గావించిరి. ఇందు వారి భక్తిప్రపత్తులు వందనీయములు.

వేటూరి ప్రభాకరశాస్త్రి.







తిరుప్పావైకి

తెలుఁగు

# సప్తపదులు

శ్రీమతే రామానుజాయ నమః

# శ్రీ ఆణ్డాళ్ తనియన్గళ్

## శ్రీపరాశరభట్టర్ అరుళిచ్చెయ్దదు

నీళాతుఙ్గస్తనగిరితటీసుప్తముద్బోధ్య కృష్ణమ్
పారార్థ్యం స్వం శ్రుతిశతశిరస్సిద్ధమధ్యాపయన్తీ ।
స్వోచ్ఛిష్టాయాం స్రజి నిగళితం యా బలాత్కృత్య భుఙ్క్తే
గోదా తస్యై నమ ఇదమిదం భూయ ఏవాస్తు భూయః ॥

## ఉయ్యక్కొణ్డార్ అరుళిచ్చెయ్దవై ఇరువికల్ప నేరిశై వెణ్బా

అన్నవయల్ పుదువై యాణ్డాళరఙ్గఱ్కు,
పన్ను తిరుప్పావైప్పల్ పదియమ్, ఇన్నిశై యాల్
పాడి క్కొడుత్తాళ్ నఱ్పామాలై, పూమాలై
శూడి క్కొడుత్తాళై చ్చొల్లు.

శూడిక్కొడుత్త శుడర్క్కొడియే! తొల్పావై
పాడియరుళవల్ల పల్వళైయాయ్! నాడినీ
వేఙ్గడవఱ్కెన్నై విదియెన్ఱ విమ్మాఱ్ఱమ్.
నాఙ్గడవా వణ్ణమే నల్గు.



శ్రీ

# స ప్త ప దు లు

* * *

శా॥ నీలాదేవి పయోధరాద్రినడుమన్
నిద్రించు శ్రీకృష్ణునిన్
మేలా నీ కిది వేదవేద్య యనుచున్
మే లొప్పంగా లేపి తా
వాలాయంబుగఁ గొప్పు నంటి మిగులన్
వాసించు పూదండచే
లీలన్ గట్టినగోద నెప్పుడుమ(దిన్)
లీలావతిన్ మ్రొక్కెదన్

శ్రీమతే రామానుజాయ నమః

ఆణ్డాళ్ అరుళిచ్చెయ్ ద

# తిరుప్పావై

ఎట్టడినాఱ్చీర్ ఒరువికఱ్ప క్కొచ్చగక్కలిప్పా

## 1

బిలహరిరాగమ్ - అడతాళమ్

* మార్గఴిత్తిఙ్గళ్ మదినిఱైన్దనన్నాళాల్,
నీరాడప్పోదువీర్ పోదుమినో నేరిఴైయీర్,
శీర్మల్గుమాయ్ప్పాడిచ్చెల్వచ్చిఱుమియర్గాళ్,
కూర్వేల్కొడున్దొఴిలన్ నన్దగోపన్ కుమరన్,
ఏరార్న్దకణ్ణియశోదై యిళఞ్జిఙ్గమ్,
కార్మేనిచ్చెఙ్గణ్ కదిర్ మదియమ్బోల్ముగత్తాన్,
నారాయణనే నమక్కే పఱై తరువాన్,
పారోర్ పుగఴప్పడిన్దేలోరెమ్బావాయ్.

శ్రీ

# సప్తపదులు

## 1

శ్రీనివాసగురుఁడు విష్ణుచిత్తమునుల ముద్దుపట్టి
పూనిచేయు ద్రవిడపాటలోని భావమూ
చెలఁగి తెలియ వాణి తనదు జిహ్వాకొనను నిలిచి యిటులు
పలికెఁ దిరుప్పావు సప్తపది పదంబుగా :-

మాసములకు నెల్ల మంచి మార్గశిరము పౌర్ణమాసి
యాస గలిగినట్టి చెలులు డాసిరారే
మంచి నగల మించి కులము నెంచి యవతరించినట్టి
చంచలాక్షు లెల్లఁగూడఁ జనఁగరారే
న్యాయశాలియైన నందనందనుండు తోయజాక్షి
శ్రీ యశోద కనిన సింహశిశువు గాఁడటే
నల్లనీటిమబ్బుచాయఁ జెల్లు మేనివాఁడు రక్త
ఫుల్ల పద్మనయనుఁడైన పురుషవర్యుఁడే!
కీరవాణులార! హరిని గోరి చేరి తేరి సకల
పూరుషార్థములను దృప్తిపొందరారే!

## 2

పంతువరాళిరాగమ్ - ఆదితాళమ్

వైయత్తువాళ్ వీర్ గాళ్ : నాముమ్‌నమ్పావైక్కు
శెయ్యుమ్‌కిరిశైగళ్ కేళీరో. పాఱ్కడలుళ్

పైయత్తుయిన్ఱ పరమనడిపాడి,
నెయ్యుణ్ణోమ్‌పాలుణ్ణోమ్ నాట్కాలేనీరాడి,

మైయిట్టెళుదోమ్ మలరిట్టునాముడియోమ్,
శెయ్యాదనశెయ్యోమ్ తీక్కుఱళై శెన్ఱోదోమ్.

ఐయముమ్‌పిచ్చైయుమ్ ఆన్దనైయుమ్‌కైకాట్టి,
ఉయ్యుమాఱెణ్ణి యుగన్దేలోరెమ్పావాయ్.

## 2

వారిజాక్షులార ! నందవ్రజనివాసులార ! మనము
కోరునోముక్రియలు వినుఁడి కూరి మెఱరనూ

తెల్లవాఱకుండ నీటఁ జల్లులాడి మనము పెద్ద
లెల్లఁ జేయనట్టిపనుల నొల్లఁగూడదూ

పాలవెల్లిఁ బాఁపసెజ్జఁ బండుకొన్న పరునియడుగు
లోలిఁ గొల్చి నేయిపాలు గ్రోలఁగూడదూ

కనులఁ గొనలుదీఱ నునుపు కాటుకుంచరాదు విరుల
ననలఁదుఱుమరాదు కురుల ననువుమీఱఁగా

వికచకమలనేత్రునెదుట నొకరి కొకరుపల్కు పలుకు
ప్రకట మొప్పఁగాను బలుకఁబడఁగఁగూడదూ

బాగుమీఱ మనకుఁ దెలుపఁబడినతీరు జనులకెల్ల
వేగతెలిపి బ్రదుకుతీరు వెదకి ముదమునా

సారెసారె విభుని మనము సన్నుతించి సంతసించి
వారిజారిముఖుల మెల్ల వ్రతముచేతమూ.

## 3

పంతువరాళిరాగమ్ - త్రిపుటతాళమ్

* ఓఙ్గియులగళన్ద వుత్తమన్ పేర్పాడి,
నాఙ్గళ్నమ్బావైక్కుచ్చాఱ్ఱి నీరాడినాల్,

తీఙ్గిన్ఱినాడెల్లామ్తిఙ్గళ్ముమ్మారి పెయ్దు,
ఓఙ్గుపెరుశ్శెన్నెలూడు కయలుగళ,

పూఙ్గువళైప్పోదిల్ పొఱివణ్డుకణ్పడుప్ప,
తేఙ్గాదేపుక్కిరున్దుశీర్త్తములైపఱ్ఱి

వాఙ్గ, ః దమ్నిఱైక్కుమ్ వళ్ళల్పెరుమ్బశుక్కళ్,
నీఙ్గాదశెల్వమ్ నిఱైన్దేలోరెమ్బావాయ్.

## 3

నోమునోఁచువారు నోఁచు నోముతీరు తెలిపె గోప
కామినులకు విష్ణుచిత్త కన్యకామణీ

వడుక చిన్ని పెండ్లికొడుకు పొడవుఁదొడరి పుడమినిమూఁ
డడుగు లిడుగువాని పేరు నుడువుకొనుచునూ

ప్రేమ మీఱఁగాను మనము నోమువట్టి నీళులాడ
భూమిమీఁదఁ గురియు నెలకు మూఁడువానలూ

పెరుగునీటివరులనడుమఁ దిరుగుమీలు దూటఁగా న
కరుల తెరలుపొరలు గదలి కలువ లూఁగఁగా

నెమ్మిమీఱఁ దేనెఁద్రావి సొమ్మసిల్లి నట్టియాఁడుఁ
దుమ్మెదలును రేగి మగల దూఱిపలుకఁగా

చెలఁగి పిదుకఁగలుగువారు చెయ్యివేసి తియ్యఁగాను
నిలువుకడవ లెల్లఁ బాల నిండి పొరలఁగా

కుదురుకొదమ మొదవుగుంపు పదులునూర్లు పెరుగ సం
పదలఁ బొదలి గొల్లపల్లె బాగుమీఱునూ.

## 4

కామ్బోజిరాగమ్ - అడతాళమ్

ఆழிమழைక్కణ్ణా ! ఒన్ఱునీకై కరవేల్,
ఆழிయుళ్పుక్కు ముగన్దుకొడార్త్తేఱి,

ఊழிముదల్వనురువమ్బోల్ మెయ్‌కఱుత్తు,
పాழிయన్దోళుడై ప్పఱ్పనాబన్‌కైయిల్,

ఆழிపోల్ మిన్ని వలమ్బురిపోల్ నిన్ఱదిర్న్దు,
తాழாదేశార్ఙ్గముదైత్తశరమழைపోల్,

వాழவులగినిల్ పెయ్‌దిడాయ్ నాఙ్గళుమ్
మార్గழிనీరాడ మగిழ్న్దేలోరెమ్బావాయ్.

## 4

గోపవృద్ధు లెల్లఁగోరు కోర్కెఁ గురియువర్ష దేవు
నేపుఁజూచి చేయుక్రియలరూపుఁ దెలిపిరీ !

ఓ గభీరభావ ! మేఘ ! ఓ గుణాఢ్య ! దాసధుర్య !
బాగుగ నీచేయవలయు పనులు వింటివా ?

జలధికేఁగి నడిమిజలము కొలఁదిమీఱఁ ద్రావి యుఱిమి
వెలయఁ గలయ మిన్నుముట్టి యలముకోఁగదే

జలధిశాయిమేనిడాలు గలుగునట్టిమేనుదాల్చి
చక్రకాంతిసరణి దెలియఁ జక్క మెఱయుమా

పాంచజన్య మనెడు సంకు పగిది మ్రోసి శార్ఙ్గమట్లు
మించి యంబు లొక్క మొగిని నించి కురియుమా

నోమునోమ మేము మేని గాము దీఱ తేపకడను
క్షేమ మలర నీటనాడి చెలఁగియుందుమూ

నందసుతునిఁగూడి గోప సుందరాంగు లెల్ల ముదము
చెందుకొఱకుఁ గురిసె మేఘుఁ డందు నెందునూ.

## 5

తోడిరాగమ్ - రూపకతాళమ్

మాయనై మన్ను వడమదురై మైన్దనై,
తూయపెరునీర్ యమునై త్తుఱై వనై,

ఆయర్ కులత్తినిల్ తోన్ఱుమ్అణివిళక్కై,
తాయైక్కుడల్ విళక్కమ్ శెయ్ద దామోదరనై,

తూయోమాయ్వన్దునామ్ తూమలర్ తూవిత్తొழுదు,
వాయినాల్పాడి మనత్తినాల్చిన్దిక్క,

పోయపిழையుమ్ పుగుదరువాన్ నిన్ఱనవుమ్,
తీయినిల్ తూశాగుమ్ శెప్పేలోరెమ్బావాయ్.

## 5

కోమలాంగులార ! మనసు కోర్కె లెల్లఁదీర మనము
నోము నోఁచగాను వాన భూమిఁ గురిసెనూ

అనిన నొక్క చెలియ పలుకు నతివలార ! మాయవాని
ఘనుని నుత్తరంపు మధురఁ గాచువానినీ !

గొల్లపిల్లలందుఁ గలసి జల్లులాడి కొల్లలాడి
యుల్లసిల్ల యమున చెంత నున్నవానినీ

యదుకులప్రదీప మనఁగ నుదయమంది కన్నతల్లి
యుదరశోక మెల్లఁబాపి యొప్పినాతనీ

కాంతలార ! మనము శ్రీకాంతుఁగూడి చెంత వాని
వింత నోటి నిండఁబాడి వినుతిచేసినా

చేతులున్న ఫలము పూజసేయ శుద్ధభావములను
ఖ్యాతిమీఱ వానితోడఁగలయఁ గల్గినా

తొంటిపాపజాల మెల్ల మంటఁబడిన దూదివోలె
నంటులేక చెడును నోము పంటపండునూ.

## 6

భూపాలరాగమ్ - ఆదితాళమ్

పుళ్ళుమ్శిలమ్బినగాణ్ పుళ్ళరైయ఩్కోయిలిల్
వెళ్ళైవిళిశఙ్గి఩ పేరరవఙ్గేట్టిలైయో :

పిళ్ళాయెఴున్దిరాయ్ పేయ్ములైనఞ్జుణ్డు,
కళ్ళచ్చగడమ్ కలక్కఴియక్కాలోచ్చి,

వెళ్ళత్తరవిల్ తుయిలమర్న్దవిత్తినై,
ఉళ్ళత్తుక్కొణ్డుమునివర్ గళుమ్యోగిగళుమ్,

మెళ్ళవెఴున్దరియెన్ఱ పేరరవమ్,
ఉళ్ళమ్పుగున్దుకుళిర్న్దేలోరెమ్బావాయ్.

## 6

ముందు లేచినట్టిసకల సుందరాంగు లొక్కముగ్ధ
మందయాన నిటుల నిదుర మలుపవచ్చిరీ

పక్షిజాల మెల్ల దెసల వీక్షణములు గొలిపి వేగ
కుక్షులకయి కూఁత లిడుచు గూళ్లువదలెను

పంకజాక్షుసేవ జ్ఞప్తి పలుచుకొలఁకుఁ దెలుపు తెల్ల
సంకుపిలుపు నీదుకర్ణ సరణిఁ జొరదటే !

బాల లేచిరావె నందబాలుఁడు దాఁబూతనచనుఁ
బాలుద్రావి దాని యముని పాలుచేసెనూ

రక్కసుండు బండిగూపు నుక్కుమిగిలి రాఁగ నంధు
లొక్కమొగిని ప్రక్కలుగాఁ ద్రొక్కె ము[illegible]మునా

మునులు యోగిజనులు నీట మునిఁగి వేడ్క హారిహారి
యనెడునాద మినుమడించె వినఁగరాదటే !

మెల్ల మెల్ల నుల్లమల్లఁ బల్లవించిచెల్ల నంత
సిల్లి లేచినార మిటుల మళ్లి లేఁగదే !

## 7

భూపాలరాగమ్ - రూపకతాళమ్

కీశుకీశెన్ఱెఙ్గుమానై చ్చాత్తన్, కలన్దు
పేశినపేచ్చరవమ్ కేట్టిలై యోపేయ్ప్పెణ్ణే!

కాశుమ్పిఱప్పుమ్ కలకలప్పక్కై పేర్త్తు,
వాశనఱుఙ్గుఴలాయ్చ్చియర్, మత్తినాల్

ఓశై పడుత్త తయిరరవఙ్గేట్టిలై యో!
నాయగప్పెణ్బిళ్ళాయ్ నారాయణన్మూర్త్తి

కేశవనై ప్పాడవుమ్ నీకేట్టేకిడత్తియో!
తేశముడై యాయ్! తిఱవేలోరెమ్బావాయ్.

## 7

విరివి మీఁదహారిని గలయ నెఱిఁగి మఱచి కను మొగుడ్చు
సరసిజాక్షి నిదుర లేవ సఖులు వచ్చిరీ

కుటిలనీలకుంత లోకతె చటులసూక్తిపటిమఁ బల్కు
నటన దెలియకుండ నొక్క నాతి పలికెనూ

కీచుకీచు మనుచుఁ బక్షు లేచి లేచి కూయుచుండె
లేచిరావె పెరుగుతరువఁ దోచె మిన్ను నా

గల్లుగల్లు మనెడినగల కలరవంబు దెల్ల దమ్మి
కనులవానిమీఁదిపాటఁ గలసి మ్రోసెనూ

వినఁగఁబడదె వెట్టిపిల్ల విడిచి నిన్ను వెడలలేక
కనుఁగొనంగ నున్నమమ్ముఁ గనవె నాయికా

హరి దయాభిపరవశుండు పరుఁడటన్న మురలు చెప్పి
దరికి రాఁగ నిదురచెందఁ దగునె నాయిక

తేజమొప్పఁ గన్నువిప్పి తెప్పరిల్లి లేచివచ్చి
రాజసమునఁ దలుపుఁదీయ రావెనాయికా.

## 8

భూపాలరాగమ్ - ఆదితాళమ్

కీఴ్ వానమ్ వెళ్ళెన్ఱు ఎఱుమై శిఱువీడు
మేయ్వాన్ పరన్దనకాణ్ మిక్కుళ్ళ పిళ్ళైగళుమ్

పోవాన్ పోగిన్ఱారై ప్పోగామల్ కాత్తున్నై
క్కూవువాన్ వన్దునిన్ఱోమ్ కోదు కలముడైయ

పావాయ్: ఎఴున్దిరాయ్ ప్పాడి ప్పఱై క్కొణ్డు
మావాయ్ పిళన్దానై మల్లరై మాట్టియ

తేవాది దేవనై చ్చెన్ఱునామ్ శేవిత్తాల్
ఆవావెన్ఱారాయ్ న్దరుళేలోరెమ్బావాయ్.

## 8

బాలలెల్ల నందగోపబాలునకును వలపుగొలుపు
లీల గలిగినట్టి సఖిని లేపవచ్చిరీ

ఇదిగొ తూర్పు తెల్లవారె నదిగొ బత్తులెల్ల మెల్లఁ
బొదలె మళ్ళలోనిమంచు పూరి మేయనూ

నిన్ను లేపకుండ మున్న కన్నెలా ర్తితోడ నేఁగ
నున్నమాట విన్నవించి నిన్ను లేపఁగా

వచ్చినార మట్లుగాన మెచ్చి ముదముహెచ్చి యోసి!
మచ్చెకంటి మిన్న లేచి మములఁ గలయవే

మల్లవరులయుల్ల మెల్లఁ జెల్లగిల్ల కొల్లలాడి
వెల్లివిరిసి యుల్లసిల్లు విష్ణుమూ ర్తినీ

పాడుకొనుచు నేఁగి చిగురు టీడువచ్చునడుగుఁదమ్మి
జోడుసోఁక మ్రొక్కి సరగ వేఁడుకొంటిమా

ఎంతవింత కాంత లంత కంత కింత కింత యనుచుఁ
జింతచేయ మనలఁ గరుణ చెలఁగి ప్రోచునే.

## 9

మోహనరాగమ్ - ఆదితాళమ్

తూమణి మాడత్తు చ్చుఱ్ఱుమ్ విళక్కెరియ
తూబఙ్కమఴ త్తుయిలణై మేల్ కణ్వళరుమ్

మామాన్ మగళే! మణిక్కదవం తాళ్ తిఱవాయ్
మామీర్! అవళై యెళుప్పీరో? ఉన్ మగళ్ తాన్

ఊమైయో? అన్ఱి చ్చెవిడో? అనన్దలో?
ఏమ ప్పెరున్దుయిల్ మన్దిర ప్పట్టాళో?

మామాయన్ మాదవన్ వైగున్ద నెన్ఱెన్ఱు
నామమ్ పలవుమ్ నవిన్ఱేలోరెమ్బావాయ్.

## 9

వాఁడెవచ్చి పిలువలేచి నత్తమనుచుఁ బండుకొన్న
చేడె నిదుర లేపఁగాను జెలులు వచ్చిరీ.

మణివిచిత్రసౌధమందు మంగళార్థమైనదీప
కణిక లుల్లసిల్లఁబొఁగలు గమ్ము మనఁగనూ

కులుకుతళుకుళయ్యె నిద్రఁ గూరినట్టి మేనమామ
కూర్మిబిడ్డ ! గడియతలుపు గొలును మలువవే

అత్త ! పూలగుత్తి నీదు ముత్తియంపుబిడ్డ మెల్ల
నొత్తిగించి నిదుర లేవ నెత్త రాదటో !

మూఁగచెపుడు గలదొ లేక రాఁగనీక మత్తునిదుర
సాఁగితూఁగ నెవరు మందు చల్లినారలో

మాధవుండు మాయలాఁడు వేధకైన బోధలేని
గాథవాని వెయివిధాల గణనచేతుమూ

అమ్మ ! తోడికొమ్మ లిరుగొ లెమ్మనం గదమ్మ ముద్దు
గుమ్మనీదుతళుకుఁగులుకుబొమ్మ నిప్పుడూ.

## 10

అసావేరిరాగమ్ - ఆదితాళమ్

నోఱ్ఱుచ్చువర్క్కమ్ పుగుగిన్ఱవమ్మనాయ్!
మాఱ్ఱముమ్ తారారో? వాశల్ తిఱవాదార్

నాఱ్ఱత్తుళాయ్ముడి నారాయణన్ నమ్మాల్
పోఱ్ఱప్పఱైదరుమ్ పుణ్ణియనాల్ పణ్డొరునాళ్

కూఱ్ఱత్తిన్ వాయ్వీళ్న్ద కుమ్బ కరణనుమ్
తోఱ్ఱుమునక్కే పెరున్దుయిల్ తాన్ తన్దానో

ఆఱ్ఱవనన్దలుడైయాయ్! అరుఙ్గలమే!
తేఱ్ఱమాయ్ వన్దు తిఱవేలోరెమ్బావాయ్.

## 10

నందనందనుఁ డస నానంద మొసఁగువార లొక్క
కుందరదన నిదుర లేపఁ గోరి వచ్చిరీ

నోఁచు నోము స్వర్గ మిచ్చు నోచెలీ ! యిదేల తల్పు
వైచి పండుకొంటి విట్లు వడిగ రాఁగదే

నీటుమీఱఁ బల్కవున్న చోటనుండి మాటి కొక్క
నోటిమాట కైన మేమునోఁచలేదటే

వలసినట్టిచోటఁ గలసి మెలసి సిరుల వెలసి శ్రీ
తులసిదండఁ గురులనిండఁ దుఱుమువాఁడటే

పొంగి మంగళంబు లొసఁగి పొగడినంత మనకు నంత
రంగవాంఛ లిచ్చుపుణ్యరాశి గాఁడటే

ముందు నిదురయందుఁ బేరు నొందినట్టికుంభకర్ణు
డిందు నోడి నీకు నిద్ర యిచ్చినాఁడటే

తత్తరమ్ము మాని నిద్ర మత్తు విడి వచ్చి చెల్మి
కత్తెతోడ నిపుడు సెప్పు పొత్తుగూడవే.

## 11

సహానా రాగమ్ - త్రిపుట తాళమ్

కఱ్ఱుక్కఱవై క్కణఙ్గళ్ పలకఱన్దు
శెఱ్ఱార్ తిఱలళియ చ్చెన్ఱు శెరుచ్చెయ్యుమ్

కుఱ్ఱమొన్ఱిల్లాద కోవలర్ దమ్ పొఱ్కొడియే
పుఱ్ఱరవల్ గుల్ పునమయిలే! పోదరాయ్

శుఱ్ఱత్తు త్తోழிమా రెల్లారుమ్ వన్దు నిన్
ముఱ్ఱమ్ పుగున్దు ముగిల్వణ్ణన్ పేర్ పాడ

శిఱ్ఱాదే పేశాదే శెల్వప్పెణ్డాట్టి! నీ
ఎఱ్ఱుక్కుఱఙ్గుమ్ పొరుళేలోరెమ్బావాయ్.

## 11

మించుఁబోఁడు లెల్లఁగలిమి మించి చక్కఁదనపుఁబేర్మి
గాంచుచెలి నొకర్తె మేలుకనుప వచ్చిరీ !

కండగలిగి చాలఁబాలఁ బిండునాలతండమున్న
దండిగోపవంశపుంబసిండి తీగవే !

పుట్టువెడలు త్రాచుపడిగ బోలినజఘనంబు గల్గు
నట్టి మవ్వమైనమేని యందగత్తెవే

నెమలిపించియమ్మువోలె నమరి మార్దవంబు పొదుగు
నెఱులు గల్గినట్టిమంచి కురుల దానవే

చేరినారు నీవు తక్కఁ జెలియ లెల్లనీగృహ
ద్వారమందు నిద్రలేచి త్వరగ రాఁగదే !

సరసిజాక్షు లెల్ల మబ్బుచాయ మేని వానిమీఁద
తిరుప్పాట పాడుచుండఁ దెలియరాదటే !

మేలుకొన్న గుర్తు తెలుపవేల మాట లాడవేల
శ్రీలుగల్గు నీవు పాలుమాలఁదగునటే.

## 12

కేదార గౌళ రాగమ్ - ఆదితాళమ్

కనైత్తిళఙ్గఱ్ఱెరుమై కన్ఱుక్కిరఙ్గి,
నినైత్తుములై వఴియే నిన్ఱుపాల్ శోర,

ననైత్తిల్లమ్ శేఱాక్కుమ్ నఱ్చెల్వన్ తఙ్గాయ్
పనిత్తలై వీఴ నిన్వాశల్ కడై పఱ్ఱి,

శినత్తినాల్ తెన్నిలఙ్గైక్కోమానై చ్చెఱ్ఱ,
మనత్తుక్కినియానై ప్పాడవుమ్ నీవాయ్తిఱవాయ్

ఇనిత్తానెఴున్దిరా యీదెన్న పేరుఱక్కమ్ !
అనైత్తిల్లత్తారుమఱిన్దేలో రెమ్బావాయ్.

## 12

వెన్నునిచెలికాఁడును సంపన్నుఁడు నగునొకనిచెలియ
లిన్నెలంతలెల్ల నిద్రలేపవచ్చిరి

కట్టిపెట్టినట్టి దూడకదుపుమీఁదికూర్మి నఱపు
వెట్టి చేఁపువచ్చి చనులు నిట్టవోడువనూ

పాలునేలఁగార్చునట్టి బఱ్ఱెలెన్నొ గల్గుభాగ్య
శీలుఁడైనవాని కీవు చెలియ లౌదువే !

మంచుగురియఁదడియలేక మండువాను జొచ్చి నీగృ
హాంచలమునఁ జెలులమెల్లఁ బొంచియుంటిమి.

చేరరావె లంక నేలు చెడుగుఁజంపినట్టిదిట్ట
చారుకీర్తి రామమూర్తి సన్నుతింతము

రూపగుణాధిక్యముగల యాపృథివీపతికుమారు
నేపు సన్నుతింపుచుండ నేటినిద్దురే !

చెలియలెల్లఁగూడి గేలి చేయునట్లు నిద్రపోవ
వలదు వలదు లేచి రమ్ము తలిరుఁబోఁడిరో !

## 13

అఠాణారాగమ్ - రూపకతాళమ్

పుళ్ళిన్వాయ్‌కీణ్డానై పొల్లావరక్కనై,
కిళ్ళిక్కళైన్దానై క్కీర్తిమైపాడిప్పోయ్

పిళ్ళైగళెల్లారుమ్ పావైక్కళమ్బుక్కార్,
వెళ్ళియెఴున్దువియాఴముఱఙ్గిఱ్ఱు,

పుళ్ళుమ్శిలమ్బినకాణ్ పోదరిక్కణ్ణినాయ్
కుళ్ళక్కుళిరక్కుడైన్దునీరాడాదే

పళ్ళిక్కిడత్తియో! పావాయ్ నీనన్నాళాల్
కళ్ళమ్తవిర్న్దు కలన్దేలోరెమ్బావాయ్.

## 13

అందగత్తె నాకుఁ గృష్ణుఁ డింటె వచ్చునంచు నిద్రఁ
జెందునొకతె లేపవచ్చి రెందువదనలు

బకుని రావణుని దురాత్ము శారినమరినట్టిదేవు
ప్రకటసచ్చరిత్ర మిపుడు పాడుచుంటిమీ

పడుచు లెల్ల లేచియల్ల యెడకుఁ జనిరి వేగుఁజుక్క
పొడిచెఁ దూర్పు తెల్లవాఱెఁ బువ్వుఁబోణిరో

కూయుచుండెఁ బకులెల్ల గురుఁడు నస్తమించె నిద్రఁ
గూరుచుంటి నేల యింకఁ గువలయాక్షిరో !

చల్లనైన తేటనీట నల్ల నల్ల మెల్లడిగ్గి
స్నానమాడఁదగిన మంచి సమయ మిది గదే!

మేలిదినము లివిగదోసి మేలుకొనఁ గదోసి నిద్ర
చాలుఁ జెలుల మిచట నిల్వ జాగు సేయకే

కుటిలవృత్తి వీడి మమ్ముఁ గూడిరమ్మ వేడ్కనమ్మ
కుందుమీఁదఁ జాటపాడు కొండమోచెలీ

## 14

సారఙ్గ రాగమ్-ఆదితాళమ్.

ఉఙ్గళ్ పుఴైక్కడైత్తోట్టత్తువావియుళ్
శెఙ్గఴునీర్ వాయ్నెగిఴ్న్దామ్బల్ వాయ్కూమ్బినకాణ్

శెఙ్గఱ్పొడిక్కూఱై వెణ్బల్ తవత్తవర్
తఙ్గళ్ తిరుక్కోయిల్ శఙ్గిడువాన్ పోదన్దార్

ఎఙ్గళై మున్నమెఴుప్పువాన్ వాయ్ పేశుమ్
నఙ్గాయ్ ఎఴున్దిరాయ్ నాణాదాయ్ నావుడైయాయ్ ।

శఙ్గొడుశక్కరమేన్దుందడక్కైయన్,
పఙ్గయక్కణ్ణానై ప్పాడేలోరెమ్బావాయ్.

## 14

మేలుకొల్పవత్తు నేనె మిమ్ము నంచుఁ జెప్పి ప్రాలు
మాలుచెలిని లేపవచ్చి రాలతాంగులూ

అల్లపిరిసెఁ జెంగలువలు సల్లకలువ లెల్ల మొగిడె
నల్లదె మీయింటికొలనియందె కంటమీ

తెల్లని పల్వరుస కావి దేరుపల్వలున్న తపసు
లెల్ల రనుష్ఠానములకు నేఁగుచుండిరే!

ముందుగ దేవళముతలుపులం దెఱపను బీగ మంది
యందుఁ బెద్దతపసి వేగ నరుగుచుండెనే!

మమ్ము ముందు లేపుదునని మాటయిచ్చి కూడ నింత
కిమ్మెయి నిద్రించె దెంత యెమ్మెలాఁడవే!

పంకజాతుశంఖచంక్ర సంకలితాజానుబాహు
నంకితమిడి పాడ నాలు కాఁగదోఁగదే!

మాటయిచ్చి యుంటి విప్పుడోటమించుకైనఁ బూన
వేటినాయ మెంత మాయ మాటదాసవే!

## 15

సౌరాష్ట్రరాగమ్-అడతాళమ్.

ఎల్లే యిళఙ్గిళియే యిన్నముఱఙ్గుదియో !
శిల్లెన్ఱఴై యేన్మిన్ ! నఙ్గైమీర్ ! పోదరుగిన్ఱేన్

వల్లై యున్కట్టురైగళ్ పణ్డేయున్వాయఱిదుమ్
వల్లీర్గళ్నీఙ్గళే నానేతానాయిడుగ

ఒల్లైనీపోదాయునక్కెన్న వేఱుడైయై
ఎల్లారుమ్పోన్దారో పోన్దార్ పోన్దెణ్ణిక్కొళ్

వల్లానై, కొన్ఱానై మాఱ్ఱారై మాఱ్ఱఴిక్క
వల్లానై మాయనై ప్పాడేలోరెమ్బావాయ్.

## 15

ఓసి ! ఓసి ! ముద్దుఁబలుకు లొలుకుచిలుకకూన నిద్రఁ
బాసిరావదేమె ? యెలె ప్రాలుమాలెదూ ?

ఓసి ! ఓసి ! యనుచు బిగ్గ గూసి నన్ను మంచి ని
ద్రాసుఖమున నున్న దానిఁ దడనకుండరే !

అమ్మ ! నీకుమీఁజిపోఁ వౌనె—నేనుగాదు మీరె
మీఁజిపోటి రిపుడు మిమ్ముఁ జేరుకొందునూ

ఎంచ నింక నన్యకార్య మేమినీకు ? లేచిరావె—
మంచిది మీ రెల్ల రరుగుదెంచినారలే

వచ్చినార మెల్లరమును మచ్చెకంటి నమ్మవేని
వచ్చి లెక్క పెట్టుకొనుము వరుస నందజేఁ

ముదముమీఁఱ మఱపులేన్గు నుదుటుమాన్పినట్టివాని
బదింబదిగ నెల్లరమును బాడుకొంపమూ

కంసుఁడు మొదలయినరిపుల హింసించినవాని మనము
కలసిమెలసి కొలుత మింకఁ గదలి రాఁగదే.

## 16

యమునాకల్యాణిరాగమ్ - ఆదితాళమ్

* నాయగనాయ్‌నిన్ఱ నన్దగోపనుడైయ
కోయిల్‌కాప్పానే! కొడిత్తోన్ఱుమ్‌తోరణ

వాయిల్‌కాప్పానే! మణిక్కదవమ్‌తాళ్ తిఱవాయ్
ఆయర్‌శిఱుమియరోముక్కు అఱై పఱై

మాయన్‌మణివణ్ణన్ నెన్నలేవాయ్‌నేర్‌న్దాన్
తూయోమాయ్‌వన్దోమ్ తుయిలెఴప్పాడువాన్

వాయాల్ మున్నమున్నమ్‌మాఱ్ఱాదేయమ్మా! నీ
నేయనిలైక్కదవమ్ నీక్కేలోరెమ్బావాయ్.

## 16

గోపవల్లభుండు నందగోపరాజసౌధమునకుఁ
గాఁపువాఁడ మేము లోని కరుగవలయునూ

పడగలు తోరణము లున్న ద్వారము కాపాడువాఁడ!
వడిగా రత్నాలతలుపు గడియ తెఱువుమా

కల్లకపట మెఱుఁగ మేము గొల్లపిల్లలము గదోయి
నల్లనితిరుమేనివాని నరయ వస్తిమీ!

మాయలాఁ డతండు మాకు మాటయిచ్చినాఁడు 'మీకు
మంచివాద్య మొకటి యిత్తు' నంచు నిన్ననూ!

చిత్తశుద్ధి నెల్లరమును మొత్తముగాఁ గూడి లోని
కిత్తఱిఁ జని వేడుక నాయుత్తమోత్తముఁ

మేలుకొల్పుపాటలల్ల మెల్ల మెల్లఁ బాడి నిద్ర
మేలఁకువగొనఁ జేయుకొఱకు మేము పోవలెఁ

తొలిఁ దొలి నోయన్న! నీవు వలవ దనుచునడ్డుఁ జెప్ప
వలదు వేగ మూసియున్న తలుపు దెఱువుమా.

## 17

యమునాకల్యాణిరాగమ్ - రూపక తాళమ్

అమ్బరమేతణ్ణీరే శోఱేయఱఞ్జెయ్యుమ్
ఎమ్బెరుమాన్! నన్దగోపాలా! ఎఴున్దిరాయ్

కొమ్బనార్క్కెల్లామ్ కొఴున్దే! కులవిళక్కే
ఎమ్బెరుమాట్టి! యశోదాయఱివుఱాయ్

అమ్బరమూడఱుత్తోఙ్గియులగళన్ద
ఉమ్బర్కోమానే! యుఱఙ్గాదెఴున్దిరాయ్

శెమ్బొఱ్కఴలడిచ్చెల్వా! బలదేవా!
ఉమ్బియుమ్నీయుముఱఙ్గేలోరెమ్బావాయ్.

17

లలితగతిని లోని కరిగి చెలియలెల్లఁ జెలఁగిమెల్ల
మెలగ నందగోపముఖుల మేలుకొలిపిరీ

అన్నవస్త్రములు నొసంగి యాదరించు ధర్మచింత
సన్నుతిగను నందగోప స్వామి మేలుకో!

పుట్టినిల్లు మెట్టినిల్లు పుణ్యమున వెలుంగఁజేసి
నట్టికొమ్మవమ్మ యశోదమ్మ మేలుకో!

సర్వలోకములను మించి నిర్వాణము గాంచి సర్వ
గీర్వాణుల నేలుదేవ! కృష్ణ! మేలుకో!

పాదమందుఁ బోడవుదొట్ట పసిఁడి పెండెరమ్ము వెట్టి
ప్రబల కీర్తి గాంచిన బలభద్ర! మేలుకో!

మేలుకొనుము నందదేవ! మేలుకొను యశోదదేవి!
మేలుకొనుఁడు మేలుకొనుఁడు మీర తిర్వురుఁ

మేలుకొందు మేము కామపాల! మేలుకొమ్ము గో
పాల! మేలుకొమ్ము భక్తపాల మేలుకో

## 18

సావేరిరాగమ్ - ఆదితాళమ్

* ఉన్దుమదకళిఱ్ఱన్ ఓడాదతోళ్వలియన్
నన్దగోపాలన్ మరుమగళే! నప్పిన్నాయ్

కన్దగ్గమఴుమ్కుఴలీ! కడై తిఱవాయ్
వన్దెగ్గుమ్ కోఴియఴైత్తనకాణ్ మాదవి

పన్దల్మేల్ పల్కాల్ కుయిలినగ్గళ్ కూవినకాణ్
పన్దార్ విరలియున్ మైత్తునన్ పేర్పాడ

శెన్దామరైక్కైయాల్ శీరార్వళైయొలిప్ప
వన్దుతిఱవాయ్ మగిఴ్న్దేలో రెమ్బావాయ్.

## 18

కరిబలమ్ము నలుమంజాలు ఘనబలమ్ము గలుగువాని
కరిబలమ్ము మాల్పు కత్తు లలరువానికీ

నందగోపదేవునకు నమందముదము వెంచుసుగుణ
బృందముగల కోడలవును సుందరాంగివీ

పొంది వలచు కమ్మపూవులం దులుమునందు జిమి నిద్ర
చెందుచుంటి వమ్మ లెమ్మ మందగమనరో !

తీయవమ్మ తల్పు కోళ్లుకూయుచున్న వింకఁ జేయి
దోయిఁ బూల చెండ్లుదాల్చి తొంగియుంటివీ !

లలితమాధవీలతా వితానమందు నిద్రచెందు
చిలుకలు గోర్వంక లెగిచి పలుకుచున్నవీ !

నీమనోభిరాముఁడు మహానీయకీర్తి కృష్ణమూర్తి
నామకీర్తనమ్ము మే మొనర్చుచుంటినీ

కంకణ నిక్వణము తాళగతి ఘటింప నెఱ్ఱఁజమ్మి
కరణి నొప్పు కేలఁ దల్పుగడియ తెఱవవా !

## 19

ശ്രീ

శ్రీరాగమ్ - ఆదితాళమ్

కుత్తువిళక్కెరియ కోట్టుక్కాల్ కట్టిల్ మేల్
మెత్తెన్ఱపఞ్చ శయనత్తిన్ మేలేఱి

కొత్తలర్ పూఙ్గుఴల్ నప్పిన్నై కొఙ్గై మేల్
వైత్తుక్కిడన్ద మలర్ మార్బా: వాయ్‌తిఱవాయ్

మైత్తడఙ్గణ్ణినాయ్! నీయున్మణాళనై
ఎత్తనై పోదుమ్ తుయిలెఴ వొట్టాయ్‌కాణ్

ఎత్తనైయేలుమ్ పిరివాఱ్ఱగిల్లాయాల్
తత్తువమన్ఱు తగవేలో రెమ్బావాయ్.

## 19

నలుప్రక్కల రత్నదీపములు వెలుంగ నేన్గుదంత
ములవెలగల పట్టెమంచముననుహాయిగా

సన్నుమీలు నంచగఱుల పాన్పుమీఁద నెక్కికురులఁ
దన్నువేయ విరులఁదాల్చి తనరునువిదతో

నీటతోడఁ గుచయుగమునఁ గేలుసేర్చి నిద్రచెందు
లీలావిగ్రహ బదు ల్పలికిన దోసమా

నిమిషమయిన మోహనాంగునిఁ నప్పిన్నప్పిరాట్టి
నీవు విడిచి నిలువరింప నేరవోగదే!

కాటుకకళ లొలుకువెడఁద కన్నుదోయి జెలుకుఁజూపు
పీటున నాఁకట్టిచెంత నిలుపుకొందువో!

నిదుర లేపకుండునటులు నిర్బంధించితిగదమ్మ
నిబ్బరంపుఁ గౌఁగిలింపు నెఱతనంబునా

జగన్మోహనాంగు దివ్య సందర్శన మాసవడెదు
సకియః ప్రియఁ జూడుము! నాయకుని వీడుమా!

## 20

దేశియరాగమ్ - ఆదితాళమ్

ముప్పత్తుమూవరమరర్క్కు_మ్మున్ శెన్ఱు
కప్పన్దవిర్క్కు_మ్ కలియే తుయిలెఴాయ్

శెప్పముడైయాయ్: తిఱలుడైయాయ్: శెఱ్ఱార్క్కు
వెప్పఙ్గొడుక్కు_మ్విమలా: తుయిలెఴాయ్

శెప్పన్న మెన్ములై శెవ్వాయ్ శిఱుమరుఙ్గుల్
నప్పిన్నై నఙ్గాయ్: తిరువే: తుయిలెఴాయ్

ఉక్కముమ్ తట్టొళియుమ్ తన్దున్ మణాళనై
ఇప్పోదేయెమ్మై నీరాట్టేలోర్ ఎమ్బావాయ్.

## 20

నుందు నిల్చి ముప్పదింయును మూఁడుగోట్ల దేవతలకు
ముప్పుదీర్చు శౌర్యధైర్య మూర్తి మేలుకో

ఆశ్రయించి నట్టివారి నాదరించి ప్రోచుదేవ!
ప్రశ్రయస్వభావ! సుప్రభావ మేలుకో!

దొండపండు వంటితీపు తోపుమోవితోడ రాగి
కుండజంట వంటిగబ్బిగుబ్బదోయితో

తూఁగులాడు సన్ననడుముతో వహించు దేవి!
తూఁగుచుంటి వింకమమ్ముఁ దొలంగఁద్రోచెదో

కనుము కనులు విచ్చి మేలు కనుము నప్పిన్నప్పిరాట్టి
ఘనాఘనశ్యామము మేలుకనుప ప్రస్తిమీ!

అర్ఘ్యము నాలవట్ట మాదియైన వస్తువులను
నీదయితుఁడు నిద్రలేవ నీనొసంగవో!

చెలియలెల్ల మేమువచ్చి చేరియుంటిమమ్మ మమ్ము
జలకమార్ప నీవుగూడఁ గలసిరావటో!

## 21

కామ్బోజిరాగమ్ - ఆదితాళమ్

ఏఱ్ఱకలఙ్గళెదిర్పొఙ్గిమీదళిప్ప
మాఱ్ఱాదేపాల్శొరియుమ్ వళ్ళల్పెరుమ్బశుక్కళ్

ఆఱ్ఱప్పడైత్తాన్మగనేయఱివుఱాయ్
ఊఱ్ఱముడైయాయ్ : పెరియాయ్ : ఉలగినిల్

తోఱ్ఱమాయ్నిన్ఱ శుడరే : తుయిలెఴాయ్
మాఱ్ఱారునక్కు వలితొలైన్దు వాశఱ్కణ్

ఆఱ్ఱాదువన్దున్నడి పణియుమాపోలే
పోఱ్ఱియామ్వన్దోమ్ పుగఴ్న్దేలో రెమ్బావాయ్.

## 21

నిండి పొర్లి పాలు పాల కుండ లెప్పు డుండునట్లు
దండిపాఁడి గల్గు నాల తండ మొదవఁగా
నేపుగన్న నందగోప భూపునిగా రాపుఁదనయ
అవన్నా ర్తిహార సుప్రతాప! మేలుకో!
వైకుంఠము విడిచి భూమిలోకమునఁ నెలకొని యతి
లోకవిభవ మందిన సుశ్లోక! మేలుకో!
ప్రత్యర్థులు నీదుబల పరాక్రమముల కోర్వలేక
యత్యాపన్నులయి శరణ మనుచు వచ్చిరీ
దేవర చరణాంబుజములు సేవింపఁగ నగరిముందుఁ
గావలి కాచెదరు నిద్రలేవవే విభూ!
మేముగూడ దేవరపద తామరసములఁ భజింప
స్వామీ! కడు హెచ్చుసంతసమున వస్తిమీ!
నిద్రలెమ్ము నిద్రలెమ్ము నిద్రలెమ్ము భద్రమూర్తి!
నిద్రలెమ్ము సకలజగన్ని యతిదాయకా!

## 22

భైరవిరాగమ్ - ఆదితాళమ్

అఙ్గణ్ మాఞాలత్తరశర్ అభిమాన
పఙ్గమాయ్ వన్దునిన్ పళ్ళిక్కట్టిఱ్కీఴే

శఙ్గమిరుప్పార్ పోల్ వన్దుతలైప్పెయ్దోమ్
కిఙ్గిణివాయ్చ్చెయ్ద తామరైప్పూప్పోలే

శెఙ్గణ్ శిఱుచ్చిఱిదే యెమ్మేల్ విఴియావో?
తిఙ్గళుమాదిత్తియను మెఴున్దాఱ్పోల్

అఙ్గణిరణ్డుఙ్గొణ్డెఙ్గళ్ మేల్ నోక్కుదియేల్
ఎఙ్గళ్ మేల్ శాబమిఴిన్దేలో రెమ్బావాయ్.

## 22

అందపు సింహాసనమ్మం దుండువేళయు శత్రురాజు
లభిమానము దక్కి నీశయనముచెంగటా

గుంపులు గుంపులుగ వచ్చి కొల్వుగోరుచుండి రల్లె
కూడివచ్చినారము నిను బాడ నేమునూ

అరవిప్పి యొప్పువెండి యురుగజ్జియలట్లు మఱియు
నరవిరి కెందమ్ము లట్లు మెఱయు కన్నులా

ఇంచించుక తెఱచి మాపయిన్ గృపాకటాక్షములను
నించి మమ్ము సమ్మదాబ్ధి ముంచి తేల్చుమా!

మార్తాండుడు నిండుచందమామయు నుదయించినట్టు
లుండు నీవిశాలనేత్రయుగము చూడ్కిచే

బహుజన్మార్జితమ్మయిన పాపకర్మబంధమెల్ల
మిహిరకాంతిచేత మాయు తుహిన మట్లుగా

తొలగి పోవ నిష్కల్మషనిజసితవర్తనల మగుచుఁ
జెలగఁగలము సత్కరుణాశీల! మాధవా!

## 23

ఆటాణారాగమ్ - ఆదితాళమ్

* మారిమలై ముళైఞ్జిల్ మన్నిక్కిడన్దుఱఙ్గుమ్,
శీరియశిఙ్గమఱివుఱ్ఱుత్తీవిళిత్తు,

వేరిమయిర్ పొఙ్గవెప్పాడుమ్ పేర్న్దుదఱి,
మూరినిమిర్న్దు ముళఙ్గిప్పుఱప్పట్టు,

పోదరుమాపోలే నీపూవైప్పూవణ్ణా, ఉన్
కోయిల్నిన్ఱు ఇఙ్ఙనేపోన్దరుళి, కోప్పుడైయ

శీరియశిఙ్గాశనత్తిరున్దు, యామ్వన్ద,
కారియమారాయ్న్దరుళేలో రెమ్పావాయ్.

## 23

వర్షాకాలమ్మునఁ బర్వతగుహాలోఁ గూర్కుసింహా
వర్యము కొంచెము మెలఁకువ వచ్చికూడనూ

లేవక శౌర్యాగ్ని రగులఁ దీవరించి కనులుదెఱచి
మై వొంగ గగుర్పు గదురఁగా విదల్చుచుఁ

జాడించుచు నిటలు మేను సాగనూఁచి గర్జించుచు
వేడెము వాలుచు వెల్వడు విధము దోఁపఁగా

అగసిపువ్వులవలెను నల్లనై మృదువై యలరుమేని
నిగనిగగలవేల్పు! నీవు నిద్రవీడ్కొనీ

శయనాగారము విడి యాస్థానమంటపమ్మునకు వి
జయంచేయఁగదవె సర్వజగన్నాయకా!

భాసమానబహురత్న స్వర్ణవర్ణ మిహాపరసు
శ్రీసంధాయకమగు సింహాసనమ్మునా

ఆరూఢుఁడవై దేవా! యనుగ్రహాము వెలయఁగ మా
యరుదెంచిన కార్య మరసి యాదరింపుమా!

## 24

బియాగడై రాగమ్ - ఆదితాళమ్

అన్ఱివ్వులగమళన్దా యడిపోఱ్ఱి
శెన్ఱఙ్గుత్తెన్నిలఙ్గై శెఱ్ఱాయ్తిఱల్పోఱ్ఱి

పొన్ఱచ్చగడముదైత్తాయ్పుగఴ్పోఱ్ఱి
కన్ఱుకుణిలా వెఱిన్దాయ్కఴల్పోఱ్ఱి

కున్ఱుకుడై యావెడుత్తాయ్ కుణమ్పోఱ్ఱి
వెన్ఱుపగై కెడుక్కుమ్ నిన్కైయిల్వేల్పోఱ్ఱి

ఎన్ఱెన్ఱున్శేవగమే యేత్తిప్పఱై కొళ్వాన్
ఇన్ఱుయామ్వన్దో మిరఙ్గేలోరెమ్బావాయ్.

## 24

వేలుపులెల్లరు వేఁడఁ త్రివిక్రమావతార మెత్తి
వెలయు నీపదమ్ములకును విజయమంగళం

పొంగి లంక రాక్షసులను ద్రుంగఁజేసినట్టి విజయ
సంగత ! నీ భుజములకును సర్వమంగళం.

శకటాసురు బాల్యమందె సంహారముచేసిన నీ
ప్రకటకీర్తి విస్ఫూర్తికి భవ్యమంగళం.

వత్సాసురు నెగురఁ దన్ని వైచినట్టి నీ పదముల
సత్సౌభాగ్యమ్మునకుఁ బ్రశస్తమంగళం.

గోవర్ధన పర్వతమును గొడుగువోలె నెత్తినట్టి
దేవర కారుణ్యమునకు దివ్యమంగళం.

స్వామికరాబ్జమ్ములందు నవదరించు దివ్యాయుధ
రామణీయకమ్మునకును భూమమంగళం.

భవ్యభవ వైభవ మిటు ప్రణుతించుచు వచ్చినమా
బంధము లెడఁబాపి దేవ! భద్ర మొసఁగుమా!

## 25

శఙ్కరాభరణరాగమ్ - ఆదితాళమ్

ఒరుత్తిమగనాయ్ప్పిఱన్దు, ఓరిరవిల్
ఒరుత్తిమగనా యొళిత్తువళర

తరిక్కిలానాగిత్తాఙ్ తీఙ్గునినైన్ద
కరుత్తైప్పిೞైప్పిత్తుక్కఞ్జఙ్ వయిఱ్ఱిల్

నెరుప్పెన్ననిన్ఱ నెడుమాలే ఉన్నై
యరుత్తిత్తువన్దోమ్ పఱై తరుదియాగిల్

తిరుత్తక్కశెల్వముమ్ శేవగముమ్యామ్పాడి
వరుత్తముమ్దీర్న్దుమగిೞ్న్దేలోరెమ్బావాయ్.

## 25

దేవకిదేవికి బిడ్డఁడవై వెలసియు నొక్క రాత్రి
లో వెల్వడి యయ్యశోద కీవు సుతుఁడవై

దొంగతనమ్మున నచటఁ జెలంగుట నారదునిచే నె
ఱింగి దురాగ్రహమ్ము పెల్లు పొంగి పొరలఁగా

కంసుఁడు దుశ్చిత్తుఁడు నిను హింసింపఁగఁ బూన వాని
కణఁకయెల్ల నణఁగ మేన వణఁకు గదురఁగా

కడుపున నిప్పంటినట్టు లెడపక తోఁచితివి వాని
కడఁకువగల వారిఁ జల్ల నరయు వేల్పవు !

ఆశ్రితరక్షాదీక్షుఁడ వగు ని న్నభ్యర్థింపఁగ
నరుగుదెంచియుంటిమి మ మ్మరసి కావవే।

ఇష్టార్థము పూర్తిచేసి యేలుకొమ్ము మమ్మును ఇటి
తుష్టిమీఱ నిను శ్రీమహితుని నుతింతుమూ !

నీ వాల్లభ్యసుఖంబును సేవించుచు భావించుచు
నేవేళను ఖేద మెఱుఁగ కెసఁగుచుందుమూం !

## 26

అరబిరాగమ్ ఆదితాళమ్

మాలేమణివణ్ణామార్ గళినీరాడువాన్
మేలై యార్ శెయ్వనగళ్ వేణ్డువనకేట్టియేల్

ఞాలత్తైయెల్లామ్ నడుఙ్గమురల్వన
పాలన్నవణ్ణత్తున్ పాఞ్జశన్నియమే

పోల్వనశఙ్గఙ్గళ్ పోయ్ప్పాడుడైయనవే
శాలప్పెఱుమ్బఱైయే పల్లాణ్డిశైప్పారే

కోలవిళక్కే కొడియేవిదానమే
ఆలినిలై యా యరుళేలోరెమ్బావాయ్.

## 26

సాంద్రకృపారసమనోజ్ఞ ! సంశ్రితసంరక్షణజ్ఞ !
ఇంద్రనీలమణిచ్ఛాయ సుందరకాయా !

మార్గశిరస్నానమునకు మాకు వలయునట్టివస్తు
వర్గ మిదే యవధరింతువా మహాప్రభూ !

భూమండల మెల్ల వణఁకు నొందునట్టుశబ్దించెడు
స్వామిపాంచజన్యమునకు సాటి యైనవీ

పాలవన్నెఁ బ్రకాశించు మేలిశంఖములును మఱియుఁ
బ్రబలమైన మ్రోఁతగల్గు పటహావర్గముఁ

మంగళ మణిఖచితదీప మాలికలును హారతిచ్చు
శృంగారపుఁ బల్లెరమ్ములుం గలంతెలూ

ధ్వజపటములు మేల్కట్టులు ద్వారతోరణమ్ములు మీ
విజయములను బాడు గాయకజనసంఘముఁ

స్వామీ ! కరుణించి మాకు సమకూర్చితివేని యిపుడు
మేము నోఁచుకొనఁదలంచు నోముసాఁగునూ.

## 27

ఆనన్దభైరవిరాగమ్ - ఆదితాళమ్

కూడారై వెల్లుమ్ శీర్కోవిన్దా ఉన్దన్నై
ప్పాడిప్పఱైకొణ్డు యామ్పెఱుశమ్మానమ్

నాడుపుగఴుమ్ పరిశినాల్నన్ఱాగ
శూడగమే తోళ్వళైయే తోడేశెవిప్పూవే

పాడగమేయెన్ఱనైయ పల్కలనుమ్యామణివోమ్
ఆడైయుడుప్పో మదన్పిన్నే పాశ్చోఱు

మూడనెయ్పెయ్దు ముఴఙ్గై వఴివార
కూడియిరున్దు కుళిర్న్దేలోరెమ్బావాయ్.

## 27

ప్రతిఘటించు విరోధులను భగ్నపఱుచుశక్తిగల్గు
స్వామీ ! సర్వజ్ఞ మీప్రశస్తగుణములూ
ప్రస్తుతించి పటహాదులఁ బడయుట చాలదు దేవా !
బహుతరసమ్మాన మింకఁ బడయవలయునూ

అది జగమెల్ల న్నుతించు నదిగ నుండవలయు మఱియు
నదిగా కివి గూడను మే మడిగికొందుమూ
సూడిగములు భుజకీర్తులు పాడగములు తమ్మంటులు
వేడుకతో మేము దాల్చు విధము కానలేఁ

పలువన్నెల చీరలు కంచెలలుఁ ధరియింపవలయు
జలజాక్షా ! పాయసాన్న మలరఁ గానలేఁ
నేయును వెన్నయుమీఁగడచేయిమునుఁగునట్లు కలుగఁ
జేయవలయు నెల్లరమును జేరి కూరిమిఁ
దేవరతో నారగింపఁ గావలయును దానఁ జేసి
జీవితసౌభాగ్య మేము చెందఁగందుమూ !

## 28

ధన్యాశిరాగమ్ - ఆదితాళమ్

కఱవైగళ్ పిన్ శెన్ఱు కానమ్ శేర్న్దుణ్బోమ్
అఱివొన్ఱుమిల్లాదవాయ్క్కులత్తు, ఉన్ఱన్నై

ప్పిఱవిపెఱున్దనై పుణ్ణియమ్ యాముడైయోమ్
కుఱై వొన్ఱుమిల్లాదగోవిన్దా ఉన్ఱన్నో

డుఱవేల్ నమక్కిఙ్గొఴిక్క వొఴియాదు
అఱియాదపిళ్ళైగళో మన్బినాల్, ఉన్ఱన్నై

చ్చిఱుపేరఴైత్తనవుమ్ శీఱియరుళాదే
ఇఱైవానీతారాయ్ పఱైయేలోరెమ్బావాయ్.

## 28

గోపుల వెంబడిఁబడి వెనుఁగోనలందుఁ గానలందు
దేపుళ్ళాడెడు గోపస్త్రీలము దేవా !

దేవర మాకులమునందు నావిర్భావము గాంచుట
చే పన్నెయు వాసియు వచ్చినది మాకునూ

దేవరతోఁ గలసి మెలసి తిరుగఁగల్గె నొకకులమని
తెలుపఁగల్గె మాభాగ్యము తలఁపఁ దరమచే !

గోవిందా ! యెప్పుడు నే కొఱఁతలేనిమహనీయా !
దేవరతో చెలిమి మాకు స్థిరముకావలెఁ

వేప్పాటిక్కడ మాకు నొనర్పకుమా వెట్టిగొల్ల
వెలఁదుల మిట నిన్నుపిడి వెడలఁజాలమూ

తెలిసీ తెలియనిపిలుపులఁ బిలిచితిమో కలఁచితిమో
జలజాక్షా ! మాతప్పులు క్షమియింపఁగదే !

కరుణింపుము పరమపదము కనికరింపు మోస్వామీ
శరణములే దన్యము నీ చరణముదక్కఁ

## 29

### కల్యాణిరాగమ్ - ఆదితాళమ్

శిఱ్ఱమ్ శిఱుకాలే వన్దున్నైచ్చేవిత్తు, ఉన్
పొఱ్ఱామరై యడియే పోఱ్ఱుమ్పొరుళ్ కేళాయ్

పెఱ్ఱమ్మేయ్త్తుణ్ణు జ్గలత్తిల్పిఱన్దు, నీ
కుఱ్ఱేవలెజ్గళై క్కొళ్ళామఱ్పోగాదు

ఇఱ్ఱైప్పఱైకొళ్వానన్ఱుకాణ్ గోవిన్దా
ఎఱ్ఱైక్కుమేళ్ళేళ్పిఱవిక్కుమ్, ఉన్ఱన్నోడు

ఉఱ్ఱోమేయావోమునక్కే నామాట్చెయ్వోమ్
మఱ్ఱైనజ్గామజ్గళ్ మాఱ్ఱేలోరెమ్బావాయ్

## 29

తెల తెలవాఱకముందే చెలియల మెల్లరము వచ్చి
దేవరపదకమలయుగము సేవచేయఁగా

కోరిక యిది చిత్తగింపఁ గోరెద మోకమలాక్షా!
కూడదు కాదనఁదగ దో గోపవల్లభా!

దానభావమునను వచ్చి రీసతు లోసర్వేశ్వర!
ఆసాసలఁ బఱతు రంచు నరయఁ బోకుమా!

వీడక యూశాలచక్ర మాడుచుండుదాఁక నేడు
నేడుజన్మములకు నిన్ను వీడఁజాలమూ!

అవినాభావమున ననన్యార్హులమై యుండెదమో
యఖిలేశా! యనుమతింపు మనునయింపుమా!

దాసవృత్తి నెఱపుచు నీతో సంతోషమున నుందు
మీసంపద మాకు నెప్పు డెనఁగఁ జేయుమా!

చింత లింతకంటె వేఱ చేరకుండఁ జేసి మమ్ముఁ
జేరఁదీసి యేలుకొమ్ము శ్రీమనోహరా!

## 30

### కురుట్టిరాగమ్ - ఆదితాళమ్

* వఙ్గక్కడల్కడైన్ద మాదవనై క్కేశవనై
తిఙ్గళ్ తిరుముగత్తుచ్చేయిఴైయార్ శెన్ఱిఱైఞ్జి

అఙ్గప్పఱై కొణ్డవాఱ్ఱై, అణిపుదువై
పైఙ్గమలత్తణ్డెరియల్పట్టర్పిరాన్ కోదై శొన్న

శఙ్గత్తమిఴ్ మాలై ముప్పదున్దప్పామే
ఇఙ్గిప్పరిశురైప్పార్ ఈరిరణ్డుమాల్వరైత్తోళ్

శెఙ్గణ్ తిరుముగత్తుచ్చెల్వత్తిరుమాలాల్
ఎఙ్గుమ్ తిరువరుళ్ పెఱ్ఱిన్బుఱువరెమ్బావాయ్.

## 30

నీఁడుఁజందమామతీరు పండునెమ్మొగమ్ము గల్గు
నెలఁత లరుగు దెంచి దయానిధిని మాధవుఁ

జలధిఁ జిలికినట్టిపరునిఁ బలువిధములఁ బ్రస్తుతించి
కొలిచి పరమపదము గన్న పొలుపుదోఁపఁగా

క్షితికి నలంకారమైన శ్రీవిలుపుత్తూరిలోను
నుతిగను పెరియాళువారి సుత రచించెనూ

ముప్పది పాశురము లరపమునను బూలసరమువోలెఁ
దప్పకుండ వానిఁజదువు ధన్యచరితులూ

ఆరక్తవిశాలనయను క్షీరాంబుధి శేషశయను
నారాధితుఁజేసి సుఖ మిహమునఁ బరమునా

పడయఁగలరు తత్ఫలంబు పడయఁగోరి పాటలు పది
తొడఁగి శ్రీనివాసగురుఁడు నొడివె నెన్నఁడో

చేకొని పైయిర్వదిం బ్రభాకరుండు పూర్తిచేసె
వాకులందు భక్తిరసము వాఁక లూరఁగా

# ఆణ్డాళ్ వాழி తిరునామమ్

పేదప్పిరాన్ భట్టర్ అరుళిచ్చెయ్‌దదు నేరిశై వెణ్బా

కోదై పిఱన్దవూర్ గోవిన్దన్ వాழுమూర్
    శోది మణిమాడమ్ తోన్ఱుమూర్ - నీదియాల్
నల్లవత్తర్ వాழுమూర్ నాన్మఱైగళ్ ఓదుమూర్
    విల్లిపుత్తూర్ వేదక్కోనూర్

పాదగఙ్గళ్ తీర్కుమ్ పరమన్ అడికాట్టుమ్
    వేదమనైత్తుక్కుమ్ విత్తాగుమ్ - కోదైతమిழ்
ఐయైన్దుమ్ ఐన్దుమ్ అఱియాద మానిడరై
    వైయమ్ శుమప్పదుమ్ వమ్బు.

## అప్పిళ్ళై అరుళిచ్చెయ్‌దదు

ఎణ్ శీర్ క్కழிనెడిలాశిరియ విరుత్తమ్

తిరువాడి ప్పూరత్తిల్ శెగత్తుదిత్తాళ్ వాழிయే
    తిరుప్పావై ముప్పదుమ్ శెప్పినాళ్ వాழிయే
పెరియాழ்వార్ పెఱ్ఱెడుత్త పెణ్బిళ్ళై వాழிయే
    పెరుమ్బూదూర్ మామునిక్కుప్పిన్నానాళ్ వాழிయే
ఒరునూఱ్ఱునాఱ్పత్తు మూన్ఱురైత్తాళ్ వాழிయే
    ఉయరరఙ్గర్కే కణ్ణి ఉగన్దళిత్తాళ్ వాழிయే
మరువారుమ్ తిరుమల్లి వళనాడి వాழிయే
    వణ్పుదువై నగర్క్కోదై మలర్ప్పదఙ్గళ్ వాழிయే.

ఆణ్డాళ్ తిరువడిగళే శరణమ్

★

T. T. D. PRESS–TIRUPATI–.

T.T.D. Religious Publications Series No. : 798
Price : Rs. 12/-

Printed and Published by Sri K.V.Ramanachary, I.A.S., Executive Officer,
T.T.Devasthanams, Tirupati and printed at T.T.D. Press, Tirupati.